# పరిష్కారం

''హలో.. నేను మిసెస్ చక్రవర్తిని మాట్లాడు న్నాను. చక్రవర్తి గారికి కనెక్షనిస్తార ? ఆయన సెల్ ఆఫ్ చేసినట్టున్నార ''

''జస్ట్ ఎ మినిట మేడమ్..బీ ఆన్ ద లైన్''

''ఓకే''

''ఏంటి...మీ అమ్మ రి విషయం ఏం ఆలోచించారు. ఈరోజే ' ల్డేజ్ షెల్టర్స్' వారితో కన్సల్ట్ చేసి ఫైనల చేయండి. తాడో-పేడో తేలిపోవ ందే. నేని హెడేక్ భరించలేను. ఓ.కె ' ఫైనల్లో క్లాసు తీసుకుంది చక్రవర్తి ార్య.

''మీనాక్షి వాటీజ్ ? నేనర్జెంటుగా మీటింగ్ అటె కావాలి. నువ్విలా ఆఫీసుకి ఫోను చేసి డిస్టర్బ్ చేస్తే ఎలా? ఈవినింగ్ చ్చినప్పుడు ఏదో ఒకటి డిసైడ్ చే ను'' చాలా ఓపిగ్గా రిప్లయ్ ఇచ్చి ఫోను ట్టేశాడు.

చక్రవర్తి ఒక ప్రయి ట్ ఫర్మ్‌లో పర్సనల్ మేనేజర్. రోజ వందలాది ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ డీల్ చేయగలిగే కేలిబరున్న పర్సనల్ ునేజర్ తన పర్సనల్ ప్రోబ్లమ్ వచ్చేటప టికి హోమ్ డిపార్ట్‌మెంటుతో హెడ్డేక్ భరించలేక తల పట్టుకోవాల్సి వచ్చిం

చిన్నప్పుడే తండ్రి పో ున చక్రవర్తిని, వూళ్ళో వున్న పొలం అ ్మ ఎంబీయే చదివించి, మంచి ఉద్యోగస్తుడిగా తీ దిద్దింది తల్లి నారాయణమ్మ.

చక్రవర్తి మీనాక్షిని ్ళి చేసుకుని, ఇద్దరు పిల్లలు కలిగాక, సొంత ఇల్లు, కారు సంపాదించాడు తన పదేళ్ళ సర్వీసులో.

పెళ్ళినాటి నుండి అత్తాకోడళ్ళకి పడదు. అందుకు కారణం మీనాక్షి అహంకారం అంటాడు భర్త. కాదు అత్త దుడుకు ప్రవర్తన అంటుంది భార్య.

అరవై ఏళ్ళ వయసులో సహజంగా వుండవలసిన రోగాలన్నీ వున్న తల్లిని దూరం చేసుకోలేక భార్య గొడవ భరించలేకపోతున్నాడు. ఈ జటిల



సమస్యకి పరిష్కారంగా తల్లిని 'ఓల్డేజ్ హోమ్'లో జాయిన్ చెయ్యాలని నిర్ణయం తీసుకుని ఇంటి ముఖం పట్టాడు చక్రవర్తి.

ఇంటి గేటు దగ్గర కారు పార్కు చేస్తున్న చక్రవర్తికి వాచ్‌మెన్ అయిలయ్య భార్యతో గొడవపడటం కనిపించింది.

''ఏంటి అయిలయ్య, పరేషాన్‌లో వున్నట్లున్నావు?'' పలకరింపుగా అడిగాడు చక్రవర్తి.

''పరేషాన్ ఏముంది సార్. దినామున్నదే. గీ ఆడోళ్లు గింతే సార్. నా భార్యకు నా తల్లికి జగడ. నా తల్లి వాతాన వుండొద్దట. మా నాయనమ్మ సచ్చేదాకా మా నాయన తానే వుంటుండే. గీ డబ్బై ఏళ్ల వయసులో ఏడికి పోద్ది. మనం కూడా జర సమజ జేసుకోవాలె కద సార్'' నిదానంగా జవాబిచ్చాడు అయిలయ్య.

''ఇప్పుడేం చేద్దామనుకుంటున్నావ్?'' పర్సనల్ మేనేజర్ హోదాలో అడిగాడు చక్రవర్తి.

''చేసేదేముంది సార్. ఈడనే వుంటది. ఇడిసిబెట్టేటందుకు గామె ఏమయినా కుక్కపిల్లనా, కోడిపిల్లనా, నా తల్లాయె''

''అయితే నీకస్సలు పరేషాన్ లేదంటావ్''

''పైసలుండేటోల్లు ఈయల రేపు గీ పెద్ద మనుషుల్ని వేరే బంగ్లాల వుంచుతుండ్రు. మేం గరీబోల్లమాయె. పైసానా... పదవా... మాకున్న దాంట్లో తింటాం పంటామ్. సోంచాయించి దమాక్ ఖరాబు చేసుకుంటే ఎట్లా? దిల్ దారుండాలి సార్'' మనోవ్యాధికి మూలకారణం కనుగొన్న వేదవైద్యుడులా కనిపించాడు అయిలయ్య ఆ క్షణాన.

పరిష్కార వదనంతో ప్రవేశించిన చక్రవర్తిని తలుపు తీయగానే- ''ఏం చేశారండీ మీ అమ్మ సంగతి'' చేతిలో కుక్కపిల్లతో నిలదీసి అడిగింది భార్య.

''అమ్మ ఇక్కడే వుంటుంది'' చక్రవర్తి జవాబు విని అవాక్కయింది మీనాక్షి.

**-దుర్గమహంతి మోహనరావు**
**(హైదరాబాద్)**




